రైతు రుణ మాఫీకి పకడ్బందీ చర్యలు

- జిల్లాలో 14,700 రైతులకు రుణమాఫీ
- కలెక్టర్ ప్రావీణ్య


హనుమకొండ : రైతులకు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్, కుడా చైర్మన్, అధికారులు

హనుమకొండ, జూలై 30: జిల్లాలో రైతులకు రుణ మాఫీ వర్తించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి రెండో విడుత రుణమాఫీకి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందు లో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, అధికారులు, రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు జిల్లాలో 25వేల మంది రైతులకు రూ. 142 కోట్లు, రెండో విడతలో రూ.1.50 లక్షల వరకు 14,700 మంది రైతులకు రూ. 143.83 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల నేపథ్యంలో 300 మంది రైతులకు రుణ మాఫీ జరగలేదని, వీరికి కూడా త్వరలోనే జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీ విష యంలో ఏమైనా సమస్యలు ఉండే పరిష్కరించేందుకుగాను కలెక్టరేట్, ప్రతి మండల కేంద్రంలో సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి బ్యాంక్ ఎదుట గ్రీవెన్స్ సెల్ ఫోన్ నంబర్లను ప్రదర్శించామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఐదుగురు రైతులకు రుణ మాఫీ చెక్కులు అందజేశారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రైతులకు రుణ మాఫీ జరగకపోతే మానవతా దృక్పథంతో తప్పులు సరి చేసి రైతులకు రుణ మాఫీ జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, వ్యయసాయ అధికారి రవీందర్ సింగ్, డీసీవో నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరా మహిళా శక్తి' ప్రగతిపై కలెక్టర్ సమీక్ష

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ప్రగతిపై కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష నిర్వ హించా రు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి యూనిట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేసే ఉత్పత్తులపై బ్రాండింగ్ ఉండాలని, సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వాలని, టీం లీడర్లు సభ్యులు తయారు చేసే ఉత్పత్తులపై పర్యవేక్షణ చేయాలన్నారు. హనుమకొండ మెటర్నిటీ హాస్పిటల్ వద్ద, జీడబ్ల్యూఎంసీలో మహిళా శక్తి క్యాంటీన్లు ఆగస్టు10 లోపు ఏర్పా టు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్‌వో గణేష్, డీఆర్‌డీవో పీడీ నాగ పద్మజ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

1056 మందికి రుణమాఫీ

ఎల్కతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం 2వ విడతలో రుణ మాఫీలో ఎల్కతుర్తి మండలంలో 1056 మంది లబ్ధి పొందినట్లు ఏవో రాజుకుమార్ తెలిపారు. రూ. లక్షన్నర లోపు రుణం తీసుకున్న రైతులు రుణమాఫీలో తమ పేరు ఉంటుందో లేదోననే ఉత్కంఠ తో వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల వద్దకు వెళ్లి ఆరా తీశారు. అయితే వారు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో తమ రుణం మాఫీ అయిందో లేదోననే ఆందోళ నకు గురయ్యారు. అయితే అర్హులై ఉండి రుణమాఫీ రాని వారు ఎల్కతుర్తి రైతు వేదికలోని అధికారులను సంప్రదించాలని ఏవో కోరారు.

బల్దియా అదనపు కమిషనర్‌గా రాజేందర్‌రెడ్డి

డిప్యూటీ కమిషనర్‌గా ప్రసన్నరాణి

వరంగల్, జూలై 30 : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్‌గా ప్రసన్నరాణికి పోస్టింగ్ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న రాజేందర్‌రెడ్డి పదోన్నతిపై వరంగల్‌కు వచ్చారు. సిద్దిపేట మున్సిపాలిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ప్రసన్నరాణిని ఇక్కడ డిప్యూటీ కమిషనర్‌గా నియమించారు. నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న బిర్రు శ్రీనివాస్‌కు గ్రేటర్ కార్పొరేషన్ ట్యాక్సేషన్ అధికారిగా పోస్టింగ్ ఇచ్చారు.

రేపటి నుంచి కేయూ బోధనేతర సిబ్బందికి శిక్షణ

హనుమకొండ చౌరస్తా, జూలై 30: కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్(సెల్ట్) ఆధ్వర్యంలో బోధనేతర సిబ్బందికి గురువారం నుంచి 4 వారాల 'కెపాసిటీ బిల్డింగ్' శిక్షణ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు జూనియర్ అసిస్టెంట్ స్థాయి 23 మంది బోధనేతర సిబ్బందిని ప్రాథమికంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

హనుమకొండ చౌరస్తా, జూలై 30: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానం చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎండీ అబ్దుల్‌హై తెలిపారు. గెజిటెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల హెచ్ఎంలు, ఐఏఎస్ఐ, సీటీఈలు, డీఎఈటీలు కనీసం 15 ఏళ్లు, ఉపాధ్యాయులు, పీజీటీలు కనీసం పదేళ్ల బోధనా అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తులను ఆగస్టు 16న సాయంత్రం 5 గంటల లోగా సంబంధిత మండల విద్యాధికారులకు సమర్పించాలని, వారు 17న ఉదయం 10 గంటలకు డీఈవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

రుణమాఫీపై హర్షం

మాట్లాడుతున్న ఏరుకొండ రవీందర్

ఆత్మకూరు, జూలై30: రాష్ట్రంలో రూ.1.50 లక్షల లోపు ఉన్న రైతులకు రుణ మాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రి వర్గానికి, రాష్ట్ర సహ కార సంఘం చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మండల రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, No. 16121735P, Rank: Nk, Name: **AAKARAPU SHYAM,** Unit: 21 Engr Regt, S/o **AAKARAPU SATHYANARAYANA,** Residing at H.No. 3-97, Vill & PO: Ashoknagar, Taluk: Khanapur, Dist: Warangal, State: Telangana, PIN-506132 today camp at Leh Ladak, have changed my son name from **AAKARAPU SHREYANASH** to **AAKARAPU SHREYANSH** and will remain "so" in all further records.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ప్రయాణికులను క్షేమంగా తరలించాలి : సీపీ

మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా

సుబేదారి, జూలై 30 : ప్రయాణికులను క్షేమంగా తరలించాలని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా ఆటో డ్రైవర్లకు సూచించారు. మంగళవారం ములుగురోడ్డులో ట్రైసిటీ ఆటోడ్రైవర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ రోడ్లపై జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. యూనిఫాం ధరించాలని సూచించారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ ణ, వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్టీఏ అధికారులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

మాట్లాడుతున్న అదనపు డీసీపీ రవికుమార్

హనుమకొండ, జూలై 30 : మానవ పిల్లల అక్రమ రవాణాను అరికట్టేందుకు సమష్టి కృషి అవసరమని అదనపు డీసీపీ ఎన్ రవి అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఫ్రాన్సిస్కాన్ మిషనరీస్ ఆఫ్ మేరీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేసిన జిల్లా ఇన్‌చార్జి డీసీపీవో సారం ప్రవీణ్ కుమార్‌తో సహా 80 మంది అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను బెకాన్ ఆఫ్ ఎంపవర్మెంట్ 2024 అవార్డుతో సన్మానించారు. సదస్సులో జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, డైరెక్టర్ సిస్టర్ సహాయ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్లు అన్నమనేని అనిల్ చందర్ రావు, కే వసుధ, డాక్టర్ ఎస్ నాగవాణి, ఏసీపీ డేవిడ్ రాజ్, ఇన్‌స్పెక్టర్ కే సుజాత, డీఎంహెచ్‌వో సాంబశివ రావు, డెమో అశోక్‌రెడ్డి, ఐసీపీఎస్ అధికారి ఎస్ ప్రవీణ్‌కుమార్, సంస్థ ప్రోగ్రాం అధికారి ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

గుడుంబా కాస్తే ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తాం

శాయంపేట, జూలై 30 : గుడుంబా తయారు చేసినా, అమ్మినా ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ అన్నారు. శాయంపేటలోని రైతువేదికలో మంగళవారం మండల పరిధిలోని సూర్యనాయక్ తండా, గంగిరేణి గూడెం, కాట్రపల్లి గ్రామాలకు చెందిన సారా తయారీదారులు, విక్రయదారులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలతో సాటుసారా కాయమని ప్రతిజ్ఞ చేయించారు. సీఐ రంజిత్ రావు, ఎస్ఐ ప్రమోద్‌కుమార్, ఎంపీడీవో ఫణిచంద్ర, పరకాల ఎక్సైజ్ ఎస్ఐ సులోచన, విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు

సుబేదారి, జూలై 30: నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవని హనుమకొండ ఏసీపీ కే దేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం సుబేదారి పీఎస్ పరిధి వాజ్‌పేయ్‌కాలనీలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి, పత్రాలు లేని వాటిని సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణరెడ్డి, వై సతీశ్, సంజీవ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఐనవోలు/హసన్‌పర్తి, జూలై 30 : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ అన్నారు. ఐనవోలు మండలం సింగారం జడ్పీ పాఠశాలలో హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ వెంటమ్మ, విజయ్‌పాల్‌రెడ్డి, హరిగోపాల్, చెలిపూరి దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, హసన్‌పర్తి జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ సునీత ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై సీఐ సురేశ్ అవగాహన కల్పించారు. మానసిక వైద్యుడు ప్రహసిద్ పాల్గొన్నారు.

ఒకేరోజు 265 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్

ప్రభుత్వానికి భారీగా ఆదాయం

హనుమకొండ, జూలై 30: వరంగల్ ఆర్‌వో కార్యాయలంలో గతంలో ఎన్నడూ లేదని విధంగా ఒకే రోజు 265 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసినట్లు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. భూముల మార్కెట్ విలువతోపాటు రిజిస్ట్రేషన్ ధరలు ఆగస్టు ఒకటవ తేదీ నుంచి పెరుగ నున్నాయని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రెండు మూడు రోజుల నుంచి క్రయ, విక్రయదారులు పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేసుకొనేందుకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు తరలివస్తున్నారు. దీంతో రాత్రి వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రోజు వంద డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతుండగా రెండు మూడు రోజులుగా 200లకు పైగా అవుతున్నాయని అధికారులు చెప్పారు. కాగా భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపుపై ప్రభుత్వం నుంచి ఏలాంటి ఆదేశాలు రాలేదని ఆ శాఖ అధికారులు తెలిపారు. అదే విధంగా ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయలకు ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన (సీనియర్ అసిస్టెంట్ నుంచి ఆఫీస్ సబార్డినేట్ వరకు) 13 మంది ఉద్యోగులు విధుల్లో చేరారు. కాగా నేటితో బదిలీల గడువు ముగియనుండడంతో సబ్ రిజిస్ట్రార్లకు సంబంధించిన బదిలీలు అవు తాయే కావో అనే సందిగ్ధత నెలకొందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

బావిలో పడి యువకుడు మృతి

ఆత్మకూరు, జూలై 30 : మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన యువకుడు మంగ శవారం బావిలో పడి మృతి చెందాడు. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 28న సిలువేరు ప్రణయ్(30) వ్యవసాయ పనులకు పొలానికి వెళ్లాడు. ఈ క్రమంలో దాహం వేయగా పక్కనే ఉన్న ముస్కు మల్లయ్య బావి వద్దకు వెళ్లి నీటిని తాగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి అందులో పడిపోయాడు. ప్రణయ్ కోసం రెండు రోజులుగా కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. సోమవారం రాత్రి బావిలో ప్రణయ్ మృతదేహం తేలగా బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు పంపిచారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

పొలంలో ఆగిన రైతు గుండె


సంపత్(ఫైల్)

ఐనవోలు, జూలై 30: పొలం పనులు చేస్తుండగానే రైతు గుండెపోటు గురై మృతి చెందిన ఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. డొబిల సంపత్(50) గుడి చెరువు కింద ఉన్న తన పొలంలో ఒడ్డు పెడుతున్న క్రమంలో గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. గమనించిన గ్రామస్తులు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. పొలం దగ్గరి వెళ్లి వస్తానని చేప్పిన వ్యక్తి ఇంటికి మృతదేహంగా రావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

'స్మితా సభర్వాల్‌పై కేసు నమోదు చేయాలి'

హనుమకొండ చౌరస్తా, జూలై 30 : దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మితా సభర్వాల్‌పైన హెచ్ఆర్సీలో కేసు నమోదు చేయాలని దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర సలహాదారుడు సమ్మెట వేణగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రావుల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల చట్టం-2016 సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప, హ నుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజయ్య, మహాలక్ష్మి, రాధిక, సంధ్యారాణి పాల్గొన్నారు.

'ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి'

శాయంపేట, జూలై 30: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం శాయంపేట మండల కమిటీ అధ్యక్షుడు పొడిపెట్టి గణేశ్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు ప్రతినెల రూ. 25వేల గౌరవ వేతనం, 250 చదరపు గజాల స్థలం కేటాయించాలని కోరుతూ శాయంపేట తహసీల్దార్‌ను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొమ్ముల శివ, గిద్దెమారి సురేశ్, దుంపల మహేందర్ రెడ్డి, ఎండీ రఫీ, రాజ్ మహమ్మద్, ఎండీ మదార్, అశోక్, కానుగుల నాగరాజు, వనం దేవరాజ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వన్నాలకు పరామర్శ

న్యూశాయంపేట, జూలై 30: వరన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములును పోపా ఆల్ ఇండియా ప్రెసిడెంట్ గంగాధర్ తిలక్ కుంతాల, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం మంగళవారం పరామర్శించారు.. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వన్నాలకు ఇటీవల శస్త్రచికిత్స జరగగా, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

దేవాదాయ శాఖలో బదిలీల కలవరం

వరంగల్,జూలై 31: దేవాదాయ శాఖలో ఉద్యోగులకు బదిలీల కలవరం పట్టుకుంది. ఈ నెల 31 తేదీ బదిలీ ప్రక్రియకు ప్రభుత్వం డెడ్‌లైన్ విధించడంతో ఉద్యోగులు బెంబేలెత్తుతున్నారు. కొనేళ్లుగా ఒకే చోట పాతుకుపోయిన ఉద్యోగులకు స్థానచలనం తప్పేట ట్లు లేదు. ఇన్ని రోజులు ఉద్యోగులు తమ పతారాను ఉపయోగించి ఒకే చోట ఉంటున్నారు. ఇప్పుడు సైతం అదే కార్డును వినియోగించి బదిలీల నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అదే శాఖలో ఒకే సీనియారిటీలో ఉన్న ఉద్యోగులు వదిలేలా లేరు. బుధవారం బదిలీల ఉత్తర్వులు వెలువడనున్నాయి.

ఉద్యోగం తొలగించి అమ్ముకున్నారు

పురుగుల మందు డబ్బాతో వాచ్‌మన్ నిరసన

పురుగుల మందు డబ్బాతో నిరసన తెలుపుతున్న వాచ్‌మన్ ఇమామ్

శాయంపేట, జూలై 30: తనను తొలగించి ఉద్యోగాన్ని అమ్ముకున్నారని ఆరోపి స్తూ వాచ్‌మన్ షేక్ ఇమామ్ జోగంపల్లి మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద మంగళ వారం పురుగుల మందు డబ్బాతో నిరసన తెలిపాడు. తాను ఏడేళ్లుగా మిషన్ భగీరథ పంప్‌హౌస్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నానని, అయితే రోడ్డు ప్రమాదంలో కాంట్రాక్టర్ మరణించడంతో గజా అనే కంపెనీ కాంట్రాక్టు తీసుకుందని చెప్పాడు. కొత్త కాంట్రాక్ట్ సంస్థ రెండు నెలల క్రితం తనకు అరవై ఏండ్లు నిండాయన్న కార ణంతో వాచ్‌మన్‌గా తొలగించినట్లు చెప్పారు. తన ఉద్యోగాన్ని మరొకరికి అమ్ము కుని ద్రోహం చేసిందన్నారు. వయసుతో సంబంధం లేదని, పక్షవాతంతో బాధప డుతున్న తనకు అండగా ఉండాల్సింది పోయి ఉద్యోగం నుంచి తొలగించడంతో కుటుంబం దీన స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తిరిగి ఉద్యోగంలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి తనకు న్యాయం చేయాలని ఇమామ్ కోరారు.

'ఆశ'ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

హనుమకొండ, జూలై 30: ఆశ వర్కర్లు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు సిద్ధమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సరికాదని, ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. మహిళలు అని కూడా చూడకుండా అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వస్తే ప్రజల వద్దకే వస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆశ వర్కర్లతో ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని, వారికి పని ఒత్తిడి పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటుంటే పరిష్కారం చేసేది పోయి ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం సరి కాద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి మార్చు కోకుంటే ప్రజలు బుద్ధి చెబుతారని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల అరెస్ట్

కమలాపూర్, జూలై 30: అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు యత్నిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేసినట్లు సీఐ హరికృష్ణ మంగళవారం తెలిపారు. మండలంలోని ఉప్పల్‌కు చెందిన సీఆర్పీ అమృత సుభాష్, నాగేంద్ర, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారి అర్చన, ఉపాధ్యాయురాలు సాయిలత, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కురాజుగౌడ్, దేశరాజ్‌పల్లికి చెందిన ఈసంపల్లి అయిలయ్య కమలాపూర్ బస్టాండ్‌లో సమావేశం కావడంతో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గమనించి, స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఆరుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఐనవోలు, జూలై 30 : జీపీ కార్మికుల అక్రమ అరెస్టును సీపీఎం మండల కార్యదర్శి లింగయ్య ఖండించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న జీపీ కార్మికులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు యేసోబు, చంద్రయ్య, రవి, గట్టయ్య, మల్లేశ్, కొంరయ్య, రజిత, పూల, రేణుక, బాబు, కొంరమ్మ, మడిగ నాగరాజు ఉన్నారు.

బీసీ హాస్టల్‌లో వన మహోత్సవం

మొక్క నాటుతున్న అధికారి లక్ష్మణ్

ఆత్మకూరు, జూలై 30 : మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి లక్ష్మణ్ విద్యార్థులతో కలిసి హాస్టల్ ఆవరణలో 50 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఏ రవికుమార్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

'బీసీలను మోసం చేసిన 420 రేవంత్'

హనుమకొండ, జూలై 30 : మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి బీసీలను కూడా మోసం చేసిన 420 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్యకు మెమొరాండం అందజేశారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జెంకి పూర్ణాచారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్, డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, జయంత్‌లాల్, తాళ్లపల్లి కుమారస్వామి, కందగట్ల సత్యనారాయణ, గుజ్జుల వసంత, గురిజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, చిర్ర నర్సింగ్ గౌడ్, జువ్వాడి నర్సింగరావు, బైరి శ్రావణ్, చల్లా జైపాల్‌రెడ్డి, రత్నలక్ష్మి, చాంద్ పాషా, మట్టా రాజశేఖర్‌రెడ్డి, మాలోత్ నాను నాయక్, గై సారంగపాణి, నర్మెట్ట శ్రీనివాస్‌రావు, అరణ్యర